

తెలంగాణ భవన్‌లో గాంధీ వర్ధంతి సందర్భంగా నివాళులర్పిస్తున్న శాసనమండలి ప్రతిపక్షనేత మధుసూదనాచారి, మాజీమంత్రులు నిరంజన్‌రెడ్డి, పువ్వాడ అజయ్‌కుమార్, మాజీ ఎంపీ వినోద్ కుమార్, మాజీఎమ్మెల్యే అంజయ్య యాదవ్, కార్పొరేషన్ మాజీ చైర్మన్ దేవీప్రసాద్, బీఆర్ఎస్ నేతలు మన్నె గోవర్ధన్‌రెడ్డి, కిశోర్‌గౌడ్ తదితరులు

# స్ఫూర్తిప్రదాత మన జాతిపిత

- కాంగ్రెస్ నేతలకు సద్బుద్ధి కలగాలి: సిరికొండ
- చరిత్రను వక్రీకరించే యత్నం: వినోద్‌కుమార్
- తెలంగాణభవన్‌లో గాంధీకి ఘన నివాళులు
- గాంధీ బాటలో నడుద్దాం: కేటీఆర్, హరీశ్

హైదరాబాద్, జనవరి 30 (నమస్తే తెలంగాణ): అహింసామార్గంలో చాలా దేశాలు స్వాతంత్ర్యం సాధించుకోవడానికి మార్గం చూపిన మన జాతిపిత స్ఫూర్తి ప్రదాత అని బీఆర్ఎస్ నేతలు కొనియాడారు. బీఆర్ఎస్ రాష్ట్ర కార్యాలయమైన తెలంగాణ భవన్‌లో గురువారం మహాత్మాగాంధీ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మహాత్ముడి చిత్రపటానికి పుష్పాంజలి ఘటిస్తూ, నివాళులర్పించారు. దేశానికి మహాత్ముడు అందించిన సేవలను స్మరించుకున్నారు. బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా గాంధీజీ దేశాన్ని ఏకం చేసి అహింసామార్గంలోనే స్వాతంత్ర్యం సాధించిపెట్టారని శాసనమండలి ప్రతిపక్షనేత మధుసూదనాచారి తెలిపారు. గాంధీజీ అహింసామార్గాన్ని స్ఫూర్తిగా తీసుకొని కేసీఆర్ తెలంగాణను సాధించారని గుర్తుచేశారు. పదేండ్లలో రాష్ట్రాన్ని అభివృద్ధికి కేరాఫ్‌గా మార్చారని చెప్పారు. అడ్డగోలు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నేతలు ఏ ఒక్క హామీని నెరవేర్చక ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని విమర్శించారు. గాంధీజీ ఆత్మ కాంగ్రెస్ నేతలను ఆవహించి వారికి సత్బుద్ధిని ప్రసాదించాలని కోరారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొనని వారిని గొప్పగా చిత్రీకరించేందు ఓ వర్గం యత్నిస్తున్నదని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ విమర్శించారు.కార్యక్రమంలో మాజీ మంత్రులు నిరంజన్‌రెడ్డి, పువ్వాడ అజయ్‌కుమార్, జోగు రామన్న, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, నాయకులు దేవీప్రసాద్, మన్నె గోవర్ధన్‌రెడ్డి, రాజవరప్రసాద్, కిశోర్‌గౌడ్, సుమిత్రా, కలీం, మారయ్య తదితరులు పాల్గొన్నారు.

**సత్యం, అహింస గొప్ప ఆదర్శాలు: కేటీఆర్**

సత్యం, అహింస అనేవి మహాత్మాగాంధీ మన అందరికీ అందించిన శక్తివంతమైన రెండు గొప్ప ఆదర్శాలు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. తరతరాలుగా భారతీయులను, ప్రపంచవ్యాప్తంగా బాపూజీని అనుసరించేవారిని ప్రేరేపిస్తూనే ఉన్నాయని తెలిపారు. 'గాంధీజీ వర్ధంతి సందర్భంగా, మహాత్ముడి సిద్ధాంతాలను అనుసరించేందుకు మనంతట మనం అంకితమవుదాం. ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగుదాం. సత్యమేవ జయతే' అని గురువారం ఎక్స్ వేదికగా కేటీఆర్ పేర్కొన్నారు.

**మార్గదర్శి గాంధీజీ: హరీశ్‌రావు**

మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా మాజీ మంత్రి హరీశ్‌రావు ఆయనకు నివాళులర్పించారు. 'గాంధీచూపిన సత్యం, అహింస, మానవ సేవ అనే ఆదర్శాలు తరతరాలకూ మార్గదర్శకంగా నిలుస్తున్నాయి. బాపూ వారసత్వాన్ని గౌరవిస్తూ, ఆయన విలువలను అనుసరించి శాంతి, సౌభ్రాతృత్వం, న్యాయం కోసం కృషి చేద్దాం' అని ఎక్స్ వేదిగా హరీశ్‌రావు పిలుపునిచ్చారు.

# శాంతియుతపంథాలోనే గమ్యాన్ని చేరుకుంటాం

## అదే మనకు జాతిపిత అందించిన స్ఫూర్తి

**గాంధీజీ వర్ధంతి సందర్భంగా కేసీఆర్ ఘననివాళి**



హైదరాబాద్, జనవరి 30 (నమస్తే తెలంగాణ): పరాయిపాలన నుంచి దేశానికి స్వాతంత్ర్యం సాధించడం కోసం గాంధీజీ అనుసరించిన శాంతియుత పోరాటపంథా, ప్రపంచ ప్రజాస్వామిక ఉద్యమాలకు, స్వయంపాలనకు మార్గదర్శకంగా నిలిచిందని బీఆర్ఎస్ అధినేత కే చంద్రశేఖర్‌రావు పేర్కొన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన దేశానికందించిన సేవలను, చేసిన త్యాగాలను కేసీఆర్ స్మరించుకున్నారు. పీడిత వర్గాలు శాంతియుత మార్గంలో ఐక్యతను సాధించి పోరాడినప్పుడే తమ గమ్యాన్ని చేరుకోగలరనే సందేశాన్ని గాంధీజీ ప్రజాస్వామిక ఉద్యమ కార్యాచరణ మనకు అందిస్తుందని పేర్కొన్నారు. అసాధ్యమనుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడంలో గాంధీజీ స్ఫూర్తి ఇమిడి ఉన్నదని వివరించారు. సబ్బండ వర్గాలు, సకలజనులు అభివృద్ధి చెంది, గ్రామ స్వరాజ్యం పరిఢవిల్లేలా పదేండ్ల బీఆర్ఎస్ పాలన సాధించిన ప్రగతి వెనుక గాంధీ మహాత్ముని ఆశయాలు, ఆదర్శాలు ఉన్నాయని తెలిపారు. సహనంతో కూడిన దార్శనికతను ప్రదర్శించడం ద్వారానే సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో మరింత ప్రగతి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. తద్వారా మాత్రమే మనం గాంధీజీకి ఘన నివాళి అర్పించినవారమౌతామని స్పష్టంచేశారు.

# 420 రోజులైనా 420 హామీల అమలేది?

**మహాత్మా.. కాంగ్రెస్ సర్కారుకు బుద్ధినివ్వు**

**బీఆర్ఎస్ ఆందోళన**

*గాంధీ మహాత్ముడి వర్ధంతిని పురస్కరించుకుని బీఆర్ఎస్ ముఖ్యనేతలు, కార్యకర్తలు, విద్యార్థి విభాగం నేతలు నివాళులర్పించారు. మహాత్ముడి సేవలను స్మరించుకున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు అమలు చేయడంలో విఫలమైందంటూ బాపూజీ విగ్రహానికి వినతిపత్రాలు సమర్పించి వినూత్న నిరసన తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేలా కాంగ్రెస్‌కు సద్బుద్ధి ప్రసాదించాలని వేడుకున్నారు. విద్యార్థులు, యువత, మహిళలు, వివిధ వర్గాల ప్రజలు తమతమ సమస్యలను వినతిపత్రాల రూపంలో గాంధీకి సమర్పిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని ఎండగట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం 420 రోజులు గడిచినా 420 హామీలపై కాలయాపన చేస్తూ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నదని విమర్శలు గుప్పించారు.*




నల్లగొండ జిల్లా దేవరకొండలో గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందిస్తున్న ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ తదితరులు



మహబూబాబాద్ జిల్లా తొర్రూరులో గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, చిత్రంలో బీఆర్ఎస్ నేతలు



ఆసిఫాబాద్ టౌన్‌లో గాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పిస్తున్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి



ప్రభుత్వం హామీలు అమలు చేయాలనే డిమాండ్‌తో హైదరాబాద్ గాంధీ దవాఖానలోని గాంధీ విగ్రహం ఎదుట బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్, కార్యకర్తల నిరసన



హైదరాబాద్ సరూర్‌నగర్‌లో మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పిస్తున్న మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడి, చిత్రంలో బీఆర్ఎస్ నేతలు



సంగారెడ్డిలో మహాత్మాగాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించే కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, బీఆర్ఎస్ నేతలు



జగిత్యాల జిల్లా మెట్‌పల్లిలో గాంధీ విగ్రహానికి వినతిపత్రం ఇస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్



హనుమకొండలో మహాత్మాగాంధీకి వినతి పత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్, పార్టీ నాయకులు



మెదక్‌లో మహాత్మాగాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పిస్తున్న ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి తదితరులు



ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండలో గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్


**భారత వైమానిక దళం**

**ఎయిర్ ఫోర్స్ స్పోర్ట్స్ కంట్రోల్ బోర్డ్**

**ఉత్తమమైన క్రీడాకారుల నియామకం**

అగ్నివీర్ వాయు (స్పోర్ట్స్) ఇన్‌టేక్ 02/2025గా భారత వైమానిక దళంలో చేరుటకు ఉత్తమమైన అవివాహిత పురుష క్రీడాకారుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

వివరమైన ప్రకటన HTTPS://AGNIPATHVAYU.CDAC.INలో లభించును.


ఆన్‌లైన్ దరఖాస్తులను HTTPS://AGNIPATHVAYU.CDAC.IN/CASBSPMలో 13 ఫిబ్రవరి 2025న 1000 గంటల నుండి 22 ఫిబ్రవరి 2025న 1700 గంటల వరకు దాఖలు చేయవలెను.

CBC 10803/11/0015/2425


# కేసముద్రం గురుకులంలో ఫుడ్‌పాయిజన్

- జీరా రైస్‌లో పురుగులు
- ఏరియా దవాఖానలో చికిత్స పొందుతున్న బాలిక

కేసముద్రం, జనవరి 30: మహబూబాబాద్ జిల్లా కేసముద్రం గిరిజన గురుకుల సంక్షేమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ప్రిన్సిపాల్, వార్డెన్ విద్యార్థినిని ఇంటికి పంపించి అక్కడే అస్వస్థతకు గురైనట్టుగా చిత్రీకరించే యత్నం చేశారు. పాఠశాలలో ఈ నెల 28న విద్యార్థినులకు జీరా రైస్ అందించారు. 6వ తరగతి చదువుతున్న అలావత్ సంజన వాంతులు చేసుకుంది. తోటి విద్యార్థులు నర్స్ వద్దకు తీసుకెళ్లగా ట్యాబ్లెట్స్ అందించారు. ఉపాధ్యాయులు సంజన తండ్రి రవికి సమాచారం అందించగా ఆయన వచ్చి కుమార్తెను ఇంటికి తీసుకువెళ్లాడు. సంజనకు అస్వస్థత తగ్గకపోవడంతో ఈ నెల 29న కేసముద్రంలోని ప్రైవేట్ దవాఖానలో చేర్పించారు. మెరుగైన వైద్యం కోసం గురువారం మహబూబాబాద్‌లోని ఏరియా హాస్పిటల్‌కు తీసుకువచ్చారు. ప్రిన్సిపాల్‌కు ఫోన్ చేయగా స్పందించలేదు.



మహబూబాబాద్ ఏరియా హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న సంజన

**• అన్నంలో పురుగులు**

ఈ నెల 28న ఉదయం జీరా రైస్ ఇచ్చారు. అసెంబ్లీ సమయం కావస్తుండడంతో తొందరలో తింటుండగా అన్నంలో పురుగు కనిపించింది. దీంతో వాంతులు చేసుకున్నాను. మా నాన్నను పిలిపించి ఇంటికి పంపించారు. కేసముద్రంలో ప్రైవేట్ దవాఖానలో చికిత్స చేయించుకున్నా తగ్గకపోవడంతో మహబూబాబాద్ తీసుకొచ్చారు. నాతో పాటు మరో 10 మంది విద్యార్థినులకు వాంతులయ్యాయి. **-సంజన, విద్యార్థిని**

## ఆశ్రమ పాఠశాల విద్యార్థి అదృశ్యం



గూడూరు, జనవరి 30: మహబూబాబాద్ జిల్లా కోమటిపల్లితండాకు చెందిన నరసింహ కుమారుడు చరణ్ సీతానగరం ఆశ్రమ పాఠశాలలో ఏడోతరగతి చదువుతున్నాడు. సంక్రాంతి సెలవుల తర్వాత ఈ నెల 23న నరసింహ చరణ్‌ను పాఠశాల ఎదుట దింపి వెళ్లిపోయాడు. చరణ్ సహ విద్యార్థి నరసింహకు ఫోన్ చేసి చరణ్ పాఠశాలకు ఎందుకు రాలేదని గురువారం అడిగాడు. ఆందోళనకు గురైన నరసింహ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. విద్యార్థి సమాచారం తెలిపిన వారికి రూ.10వేల పారితోషికం ఇస్తామని, తెలిసిన వారు 8712656963, 8712656962, 9666574633 నంబర్‌కు ఫోన్ చేయాలని ఎస్సై సూచించారు.

## మీడియాపై ఎమ్మెల్యే పీఏ ఆగ్రహం

- ఫుడ్‌పాయిజన్ అంటూ ఎలా రాస్తారని చిర్రుబుర్రు

ధన్వాడ, జనవరి 30 : నారాయణపేట జిల్లా ధన్వాడ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం మధ్యాహ్న భోజనం వికటించి 22 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైన సంగతి తెలిసిందే. ఈ ఘటనకు సంబంధించి వార్తలు మీడియాలో రావడంతో నారాయణపేట ఎమ్మెల్యే పర్ణికారెడ్డి పీఏ మాధవరెడ్డి విలేకర్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫుడ్ పాయిజన్ అని మీరెలా నిర్ధారిస్తారని ప్రశ్నించారు. విద్యార్థులకు అస్వస్థత అయితే భోజనం వికటించడం ఎలా అవుతుందని నిలదీశారు. గ్రామ పరువు తీయొద్దని చిర్రుబుర్రులాడారు.

మరిన్ని వార్తలు ntnews.com లో చూడగలరు


**Shradhanjali**

With heavy heart, we announce the passing of Ennakonda Laxmi on 30th January, 2025



DOB 09-09-1961

DOD 30-01-2025

We regret to inform you that the ANTIM SANSKAR of

**Smt. Ennakonda Laxmi**

will be performed on 31st January 2025 at 10:00 AM at Mahalaxmi Farms, opp. Kaveri Seeds, Pamulaparthy Village, Goraram.

Management and Staff of Sri Mahalakshmi Pride Pvt Ltd